# గోతిలోని శవానికి బతుకులో వెంటాడే వాస్తవానికి, మిగిలిన ఆ కాస్తా అనుభూతికి ఏమిటి సంబంధం

ఎందుకైనా మంచిదని ఢిల్లీ నుంచే మా యింటికి తంతి కొట్టాను. "... ఇంటర్వ్యూ పోయింది."

ఏదో పద్యో ఫలితాన్ని ఆశించిగాని, ఏమో వేదాంత ధోరణితో గాని, యిచ్చింది గాదు యీ తంతి. నా ప్రయోజకత్వం మీద అచంచల విశ్వాసాన్ని పెంచుకున్న మా బసవయ్య పెదనాన్నలాంటి బంధు మిత్రులను ఆశాభంగం కలుగుతుందని తెలియకమానాదు ఇంటికి చేరిందాకా మా వాళ్ళను సస్పెన్సులో వుంచటం నాకిష్టం లేదు. అప్పటికే భానుమతి మొగుడు, నేను కురుక్షేత్రం, పానిపట్టు ఇంద్రప్రస్థం యిత్యాది చారిత్రాత్మక ప్రదేశాలు చూట్టానికి బయలుదేరటం చూసి.

ఢిల్లీలో వాళ్ళింటిలోనేగా దిగింది నేను.


"దిగులెందుకు? సంవత్సరం నుండి యీ పరిక్షల కుంపటి గుండెమీద నుండుతున్నది. అది చల్లారి పోయింది నాకెంతో తేలిగ్గా వున్నది" అన్నాను నేను.

"గీతాసారం వంటబట్టిందన్నమాట"

"ఏమోనండి, నేను భగవద్గీత ఎప్పుడూ అధ్యయనం చేయలేదు. మా నాన్నగారు చదువుకొంటూంటే శ్లోకాలు వినటమే గాని"

కురుక్షేత్రం, పానిపట్టు - అనే ప్రదేశనామవాచకాలు ఆయనలో ఏ స్పందనా కలిగించలేదు గాని గీతా సారాంశం అంటున్నాడని నేనూ కొంచెం వ్యంగ్య ధోరణిలోనే మాట్లాడాను.

"అది కాదయ్యా, మీ కుటుంబంలో పెద్ద వుద్యోగాలు చేసిన వాళ్ళెవరూ లేరు



అల్పత్వానికి అక్షర ప్రతీకలుగా పించిన ఆయన మాటల్లోని అవహే... కించిత్తు పొగడ్తా నాకు అర్థంకాకపోలేదు

"నిజమేనండి బావగారు! మా వా... వరూ పెద్దవుద్యోగాలేగాదు, ప్రభుత్వో... ములుగా చిన్న వుద్యోగాలు గూడా చే... లేదు." అన్నాను.

మా భానుమతి కొంచం కల్పించు... న్నది. "పతి వంశంలోను వంటవాళ్ళను... పెద్ద ధనవంతులదాకా వుంటారు. దాందే... దిలేలేండి."

"కాకపోతే వంటవాళ్ళని మనం ... పుకోం. పెద్దవాళ్ళ సంగతే పదిమందికి చె... కుంటాం" అని మాట కలిపాను నేను, కొం... సంయమనం పాటించి. వంటవాళ్ళేగా... వాగ్గేయకారులు వైద్యశిఖామణులు, యతీ... రులు, కవిశేఖరులు కులపతులు, వణిక్ ప్ర... ఖులు, న్యాయశాస్త్రకోవిదులు, పోలీసు... లారీడ్రైవర్లూ - మా వంశంలో వున్నా... ఆయనకు విశదీకరించటం అవసరం... అనిపించింది. కనుక నా యింటర్వ్యూ గురించే చెప్పాను.


2

ఇంటర్వ్యూ బోర్డులో ఐదుగురు స... లున్నారు - అందులో ఒక మహిళా స...

మావాడు ఆలిండియా సర్వీసెస్ పరీక్షలో సెలెక్టయి, జిల్లా పోలీసు సూపర్నెంటు పదవి ఆర్డర్లు తెచ్చుకోను ఢిల్లీ వెళ్ళాడని "బిగ్ పార్టీ" వాళ్ళను హడల్ కొట్టిస్తున్న పెదనాన్నను నవ్వుల పాలుచేయదలచుకోలేదు. మీరు యదాలాపంగా అనే 'విలేజ్ పాలిటిక్స్' - అంత తేలికైన విషయాలు కావు.

"నీకేమి దిగులుగా లేదే!" అన్నాడు మా గదా. నీవైనే అదృష్టవశాత్తు ప్రిలిమినరీ పరీక్ష పడ బోతలోమా మేయిన్ పరీక్ష పెద్ద పడబోతలోనూ నెగ్గుకొచ్చి, ఇంటర్వ్యూ లో పోవటమేమిటా అని చెట్టంతవాడివి, మాటకారివి ఇంటర్వ్యూ సరిగా చేయలేదా?"

వుంది. వారి సూట్లు, వేషభాషలు, ఫ... ఫ్రేముల కళ్ళజోళ్ళు, ఖరీదైన బ్రీఫ్ కేసు చూస్తుంటే "ఓహో, చిన్న మొన్నటి దా... మనల్ని పరిపాలించిన బ్రిటిష్ దొర... మేమేమీ తీసిపోలేదు సుమా!" నాటి చెబు తున్నట్లుగా వున్నా... ఆ ...



వ్వులు తిలకిస్తుంటే భారతదేశం లో శాంతి భద్రతలకు కొదవలేదు - అనిపించిందిగూడా.

ఒకళ్ళ తర్వాత ఒకళ్లు - ఒకే ప్రశ్నను వేర్వేరు విధాలుగా అడగటం ప్రారంభించారు. ఇంటర్వ్యూ మొదలయిందన్నమాట!

" మీ అప్లికేషన్లలో పోలీసు వుద్యోగానికే ప్రాధాన్యత యిచ్చినట్లుగా వుంది. ప్రత్యేక కారణాలు ఏమైనా వున్నవా?

నేను ఆలోచించి - కాలం అడ్డంగా వూపాను .

"అంటే మీరు ఆలోచించకుండానే పనులు చేస్తుంటారన్నమాట-' ప్రిసైడింగ్ ఆఫీసర్ గారు పేపర్ వేయిట్‌ను గుండ్రంగా తిప్పుతూ నా కళ్ళల్లోకి సూటిగా చూశాడు.

"ఆలోచించకుండా పనులు చేయటం మా తల్లితండ్రులు నేర్పలేదు.'

స్త్రీ మూర్తి క్షణం ఆలస్యం చేయలేదు.

"అయితే ప్రత్యేక కారణం ఏదోవున్నదన్నమాట!"

నేను వాళ్ళందరి ముఖాలలోకి సూటిగా చూశాను.

"అవును వున్నది."

"ఏమిటది ? ... అదే మేమడుగుతున్నది."

అప్పుడు చెప్పాను వాళ్ళకీ కథ. ఇంగ్లీషులో అంటారే - రాప్ట్ అటెన్షన్ అనీ పిన్‌డ్రాప్ సైలెన్స్ అని. గదినిండా ఆ వాతావరణమే అలుముకొన్నది.

3

...ణాలు మా యింట్లో ఎన్నేళ్ళనుంచి లేక ఎన్ని తరాల నుంచి వుంటున్నవో అప్పటికి మాకు తెలీదు. అవి మా కంటబడటం గూడా కాకతాళీయంగా సంభవించింది.

మా గ్రామంలో కాలవ గుమాస్తాగారబ్బాయి - వేణు దగ్గర సంపాదించిన సినిమా ఫిలింముకఇకల్తో నేనూ, అన్నయ్యా బయస్కోపు ఆటకు కావలసిన సన్నాహాలన్నీ చేసుకొన్నాం. పాత అద్దం ముంకూ, తెల్లదుప్పటి కావలిసింది ఒక డార్క్ రూమ్. అట్లాంటి చీకటి గదులు మేము వెనక ఇల్లు అని వ్యవహరించే పాతయింట్లోనే వున్నది. అక్కడ సాక్షాత్కరించినది - ఆ పెద్దవిల్లూ, తోలూ అంబుల పొది. దుమ్ము కొట్టుకొని గోడకు తగిలించి వున్నాయ్. అంత పెద్ద విల్లంబు! మొనదేలి ధూళితో వున్నా తీక్షణంగా కన్పిస్తున్న మూడు అంబులు! అంత పెద్ద పొదిలో మూడే ఎందుకున్నాయో మాకర్థంకాలేదు. ఇన్నాళ్లు మా కళ్ళ బడని యీ ధనస్సు, గయోపాఖ్యానం నాటకం లో అర్జునుడు ధరించిన దానికన్నా పెద్దదే. అన్నయ్య చెయ్యి వేయగానే దాని నారి ఖంగున శబ్దం చేసింది. అన్నయ్య ఆ శబ్ద తరంగాలకు భయపడి నన్నూ వెనక్కు గుంజాడు. ప్రతియేటా మహాశివరాత్రి నాడు, పదకొండుమంది బుత్విక్కులు మాహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఆ పాతయింటి హాలులో చేస్తున్నాప్పుడు వెలువడే గంభీర స్వరాలు వినిపించినట్లయింది.

మాచుట్టు తమస్సు! ఆ రహస్య వాదతావారణం మంఇడి వెలువటిన నాద బ్రహ్మ ప్రథమ ప్రణవోచ్చారణం! అనాది కాలాల రణనినాదం! సుదూర తీరాల నుండి వినవచ్చిన భేరీ నిస్వనం - మేమిద్దరం విస్మయంలో మునిగిపోయాము. భయంతో బయటికి పరుగు లంకించుకొన్నాము. భయం కాదేమో! నిజానికి. అది మేము కనుగొన్న ఆ రహస్య శస్త్రాస్త్రాలను గురించిన అవ్యక్త విభ్రమ మేమో.

ఎదురుగా అమ్మ నిలిచివున్నది. ఆమె వెనకనే చాకలి ఆదిలక్ష్మి, ఆది సరసనే దాని మొగుడు పరుశురాముడు . చెవిపై అంచున పోగూ ఎప్పుడు చెరగని చిరునవ్వుతో ఆజానుబాహువు. చీకట్లోంచి అంత వెలుగులోకి వచ్చి కళ్ళు చికిలిస్తూ వాళ్ళ ఆకారాలు చూస్తుంటే అ స్పష్ట మూర్తులు, వేరేలోకాల్నించి భూలోక పరిధికి దిగినట్లుగా గోచరించినాయ్. అమ్మా, ఆది లక్ష్మి శంఖారావం ఎందుకు చేస్తున్నారు? పరుశురాముడి చేతిలో ఆ విల్లంబేమిటి ? పాతాల్లో చదివిన వి... వ్యుడిలాగా బాణం ఎందుకు సంధిస్తున్నారు ? ఏమిటి ఈ పురాణ యుగాల సమర ఘోష?

"ఏమిట్రా ఆ వెర్రి చూపులు ? ఎక్కడ్నించి వస్తున్నారు! ఇంతసేపూ ఎక్కడు న్నారు? - అని అమ్మ గదమాయించి, నా చెవులు పిండటానికి పూనుకొన్నది.

"ఇక్కడే .... యిక్కడేనమ్మా ..." అని అన్నయ్య ముందు తేరుకొన్నాడు.

"బయస్కోపు ఆడుకుంటున్నాం."

"ఛడవల్లారా ... అబద్ధాలు కూడానా నాన్నగారికి తెలిస్తే చమడాలొలుస్తారు జాగ్రత్త ఆ తలుపులు తెరిచారా - ఇక చూసుకోండి ." అమ్మకోపం ముందుకు సాగుతూ మరి యింకో వార్నింగు.

"పాత యింటికి సున్నం కొట్ట బోతున్నారు వాళ్ళ వెనక బడ్డారా - నాన్న గారిని పిలుస్తాను."

మా పల్లెటూళ్ళలో యింటి రజకులే సున్నం కొడతారు. వేరే మేస్త్రీలుఉండరు.

దసరా పండగ వస్తున్నది. ఆ తర్వాత మా చిన్నక్క పెళ్ళి. గోడలకు తెల్ల సున్నం , తరువాత యింటిముందు పందిళ్లు. మా నోటికి తాళం బిగించిందిగాని అమ్మ, మా అంతర్గతిలో చెలియలి కట్టటలు తెంచుకొని వుప్పొంగివస్తున్న గాండీవం గురించిన రహస్య పరిశోధనోత్సాహానికి - ఏ అడ్డు కట్ట నిల్చ స్తుంది? మా పాత యింటికి కొత్త యింటికి మధ్య దూరం పాతిక గజాలే అయినా, వాటి మధ్య సరిహద్దులుగా నిలిచివున్నవి రెండు పురాతన నింబ వృక్షాలే అయినా - అవి రెండు యుగాల పరివర్తనకు ప్రతీకలుగా మాకు తోచేవి. తాళ పత్రాల గ్రంధాలు సగం చెక్కి నిలిపి వేయబడ్డ ప్రోక్షణమే నోచుకోని దేవాలయ శిల్పఖండాలు, గ్రామ సమారాధనలో, అన్ని వర్ణాల వారికి ఒకే సారి పాకశాకాలు చేసి వడ్డించగలిగిన గుండిగలు, గంగాళాలు, అడ్డిగలూ, బ్రహ్మరాక్షసి గరిటేలూ, పనికిరాని పందిరిమంచాలూ

పుట్టుక ముందే జరిగిపోయింది. కళ్లు అంతగా కనిపించక పోయినా ఆ యువ విధవ పిల్లలు ఆలనాపాలనా చూస్తుంటుంది.

మేము వెళ్లే సరికి క్రిష్ణంరాజు గారు రుద్రవీణ వాయిస్తున్నారు. నిశ్శబ్దంగా ఒట్టను ఆయన ముందునించి మేము జారుకొన్నాం. మేనా చాకళ్లు భోజనాలు చేయటానికేమో వెళ్లిపోయారు. శరద్రుతు చంద్రుడికీ, మేఘ శకలాలకు ఆకసంలో పోటీ జరుగుతన్నది. దారిలో ఘంటసాల రంగయ్య గుప్త కొట్లో కొన్న చిన్న కొవ్వొత్తినీ, ఇంట్లో సంపాదించిన అగ్గిపుల్లల్నీ పెట్టెనూ, నాకు బదిలీ చేసి ఆల్ క్లియర్ సిగ్నల్‌కోసం అన్నయ్య వేచి చూస్తున్నాడు. ఎంతలేదన్నా పావు గంట పైనే ఆలస్యం. ఆదిలక్ష్మి రాలేదని అమ్మ విసుక్కుంటున్నది.

కొవ్వొత్తి వెలిగించి అన్నయ్య లోపలి కెళ్లాడు. నరసంచారం కనిపెట్టటానికి, నేను బయటే నిలిచి పోయాను. మరుక్షణంలోనే అన్నయ్య కేకవినబడ్డది.

"తమ్ముడూ!"

ఒక్క ఉదుట్లో మా పాత ఇంటి చీకటి నడవనుంచి గదిలోకి దూసుకుపోయాను.

అక్కడ విల్లంబులేదు. అంబులపొది మాత్రం ఉన్నది. అందులో మూడు శరాలకు బదులు రెండే ఉమ్ముల్ని చూసి ఆశ్చర్య పోతున్నట్లుగా కనిపించినవి. నిన్న నే గదా, గోడమీద ఎవరి పలకరింపుకో నేను వున్నట్లుగా ఆ ధుర్బాణాలు మా కు దర్శనమిచ్చింది! కొవ్వొత్తి ఆర్పేసి ఆ విభ్రమంతోనే బయటికొచ్చి, మా కొత్త ఇంటి దిక్కుగా కాకుండా అటుదారి పట్టాం.

గచ్చపొద ముంగిట, ముసక పట్టిన వెన్నెల్లో నేలమీద కనిపించింది ఆదిలక్ష్మి. దాదాపు వివస్త్రగా వుంది. రెవిక చిరిగి వక్షోజాలు చంద్రుడివంక, చీరెమీద రక్తపు దాగులు.

"ఆదీ! ఆదీ!"

మహిషాసుర మర్దనలో ఓడిపోయిన, అసుర కాళిలాగా ఆ జుట్టూ, ముఖమంతా పరచుకొన్న కుంకుమబొట్టూ.

శరీరం కదిలింది. తల అటునుంచి ఇటు తిప్పింది. సన్నగా మూలుకు వినిపించింది.

"చచ్చిపోలేదు తమ్ముడూ... నీళ్లు ... నీళ్లు..."

భయంతోనే నేను ఏతాం బావివైపు పరుగు తీశాను. అక్కడే గదా జలం లభ్యమయ్యేది. బొక్కెనకోసం చుట్టూ చూస్తున్నాను. అక్కడ కనిపించింది తిరపతయ్య కొడుకురంగారావు శవం! గుండె లోతుగా దిగిన బాణం. రెండు చేతులూ రెండు దిక్కులకూ అచేతనంగా పరుచుకొని, అప్పుడే మబ్బుల్ని విడిచి దశమి సోముడు సోమరసం తాగి తూలుతూ వెలుగుచూపిస్తుండగా . ఆ మహిషాసురుడు భూపతనమై ఉన్నాడు. నా ఆలస్యానికి కాభోలు ... అసహనంతో పరుగిడి వచ్చిన అన్నయ్య కళ్లు వెన్నెల్లో మిలి మిల మెరుస్తూన్నవి.

"తమ్ముడూ, ఆ బాణం లాగు"

ఒక్క ఊపుతో అంబును లాగాను. నాలుగంగుళాల వరకు రక్తం పూసుకొని వుంది. నాచేతి నుంచి బాణంలాగుకొని అన్నయ్య ... అక్కడే వున్న నీటి మడుగులో కడిగేశాడు. ఇద్దరమూ ఒక్క మాట గూడా మాట్లాడుకోలేదు. కాని నా కాళ్లు వణుకుతున్నవి.

"బొక్కెన తాడు విప్పు! అడుగున నీళ్లున్నయ్యా?" అన్నయ్య ప్రశ్న, ఆజ్ఞ.

ముఖంమీద నీళ్లు చల్లుతున్నాను.

"నీకు చేతకాదు, నాకివ్వు. ఈ బాణాన్ని లోపల పొదిలో పెట్టిరా" అన్నాడు అన్నయ్య.

నా చేతిలో కొవ్వొత్తి లేదు. ఆ తమస్సులోనే కాల్రప్రభావాన గట్టిపడిన తోలు అంబుల పొదికోసం గోడను తడిమి చూస్తున్నాను. ఇంకో మహదాశ్చర్యం. అంబుల పొది పక్కనే మళ్లీ విల్లంబు వేలాడుతున్నది!! నా నోటిని నేనే నొక్కుకొని పొదిలో బాణం పెట్టేసి బయటపడ్డాను.

"అన్నయ్యా... విల్లంబు తిరిగి వచ్చింది."

"నాకు తెలుసు. పరశురాముడు పరుగెత్తుకుపోవటం చూశాను. శబ్దం చేయకు!"

నేను కొంచెం ఊపిరిపీల్చుకోటానికి క్షణం ఆగిపోయాను. ఇంటర్వ్యూ గదిలో నిశ్శబ్దానికి ఆ క్షణంలోనే భంగం కలిగినట్లయింది.

"సో, ది స్టోరీ ఎండ్స్ హియర్"... అన్నాడు ఒక సభ్యుడు.


"నో, ది స్టోరీ బిగిన్స్ నౌ" అన్నాను నేను.

"ప్లీజ్ ప్రొసీడ్!"

"ఈ కథకూ నా ఉద్యోగ వాంఛకూ సంబంధం ఏమున్నది?... అని కదా మీ ఆలోచన! వినండి.

"గంటలు దాటింది. కీచకవధ నాటకానికి మేము బయలుదేరాలి. నాన్నగారు మమ్మల్ని కూచోమన్నారు. క్రిష్ణంరాజుగారి ప్రసక్తి వచ్చింది. నాన్నగారి మాటల్లో. మా ఇద్దర్నీ పరీక్షించి చూసి ఆయనన్నారు.

"ధనస్సునూ అంబుల్నీ చూశారు. ఏదో రోజు అవి మీ కంటబడక మానవని తెలుసు. మీకో రహస్యం చెప్పనా? ఈనాడు



మీరు చూసిన దృశ్యాలు గాని, ఈ ౕదంతం గాని నేను బతికున్నంతవరకూ మీలోనే దాచుకోవాలి."

"ఊ"

"మీరు చరిత్ర పాఠాలుచదివా ు. మన పూర్వీకులు ఒకానొక సందర్భంలో ఈ ధను ర్విద్య నేర్చుకోవటమేగాదు, మన గ్రామాన్ని చుట్టుపక్కల గ్రామాల్ని ఈ విల్లం బుతోనే రక్షించారు.

వెనకటి రోజుల్లో సాయుధులై న మరా టీ దండ్లు గ్రామాల్ని దోచుకొని, స్త్రీలను చెరిచి గృహదహనాలుసాగించి భీ ‌భత్సాన్ని సృష్టించే అరాచక యుగం రోజు ు. మా తాతగారు, క్రిష్ణంరాజుగారి తండ్రీ, మరాటీ దండు - అశ్వారూఢులై వ స్తున్న ని వేగు లదావరా విన్నారు. పొలిమేరల్లో పా చి చెట్ల హరిత తమస్సు ల్లో దాగి కూ ున్నారు. వాళ్లిద్దరూ విలువిద్యలో నేర్పరు ంటే - ఒకే సా రి, ఏ లక్ష్యం తోఐదు బాణాలు వదిలేవారు. వాయువేగం, మనోవేగ ం - అంటా రే, అంతవేగంతో ఆ శరపరంపర ండిపోట్ల గుర్రాల్నీ, శిరస్సులనూ ఖండిం చివేసివవి. నాయకులు పడిపోగానే దండు ఛిన్నాభిన్నమై పోయింది. గ్రామస్తులు ఈఠెల్తో కట్టెలతో వాళ్లమీద పడ్డారు. మన గ్రామం పొరుగు గ్రామాలు చెక్కు చెదరక విలిచి వందుకే. కాని ఈ బాణాల్తో ఆ ముష్కరుల్ని చంపిందె వరో ... ఈనాటి వరకూ గ్రామస్తులెవరికీ తెలియదు. ఇది మా రెండు వంశాల రహ స్యంగానే మిగిలిపోయింది.

ం ... ఈ రోజు సంఘటవలకూ వర్తిస్తుంది. అర్థమయిందా?

"అయింది."

"మళ్లీ హెచ్చరించను."

అప్పటికి రాత్రి పదకొం ు కావస్తు న్నది. కీచకవధ భాగోతంవర్తవశా రంగంలో ఉన్నది. గ్రామమంతా, ఆబాల గోపాలం అక్కడే ఉన్నారు. అప్పుడొచ్చార - చాకలి రాఘవులు, అల్లుడు పరశురాము ూ. స్మశా వంలో గొయ్యి తవ్వి అ లసిపోం వచ్చారు.

"ఎంతలోతు తవ్వారు?"

మడిసి విలువు పైన చేతి ూర"

మంచిది, ఇక శవాన్ని ీసుకెళ్లండి"

జోక్

ఇద్దరమ్మాయిలు మాట్లాడుకుంటు న్నారు.

. "ఎదురింటి అమ్మాయి గురించి నీ కోవిషయం తెలుసా?"

"ఏ విషయం?"

"ఆ అమ్మాయి. స్నేహితుడు ఇంటికి వస్తే "నీ ముఖం చూడటం ఇష్టం లేద న్నదట, వెంటనే అతడు లైట్ ఆర్పేశా డట!"

అన్నారు నాన్నగారు.

మేనాలో తిరపతయ్య కొడుకుశవం కూచొన్నది. కుక్కలు గూడా మొరగటంలే దు. కాలమేఘాల్లో చంద్రుడు చిక్కుకుపో యాడు.

171కొంటువ్నది. మా పెద్దక్కొ వచ్చింది. రంగారావు అదృశ్యమైనాడ ని ఊళ్లో పుకార్లుగా వున్నాయి. సరిగ్గా వారం రోజులకు. కృశించి పోతున్న పరశురాముడు, హఠాత్తుగా ఒక వుదయం మరణించాడు.

"పాపం, విష జ్వరం. మూగ వాడు ... నోరు విప్పి చెప్పలేకపోయాడు" అన్నారు క్రిష్ణంరాజుగారు.

వాడి అంత్యక్రియలు ఆ మధ్యాహ్నమే ముగిసినై. వాళ్లను దహనం చెయ్యరుగదా శైవ సాంప్రదాయంలో భూస్థాపితం చేస్తారు.

206 - మనిషి విలువు, పైన చేతి విడువూ తీసిన గోతిలో సగం భా గం మన్నుతీసి, ఆ ఊరి రజకులు పరశురాముడి భౌతిక శరీరాన్ని నేలతల్లి కి అప్పగించారు.


దీపావళికి ముందు కాబోలు, నెల రోజుల తర్వాత మా ఊరికి పోలీసులొచ్చా రు. గొల్లలు చెప్పిన ఆధారాన్ని బట్టి పరశురా ముడి గోతినీ వెట్టిచేత తవ్విం చారు. శిథి లమైపోయిన పరశురాముడి శవం, చెవికున్న పోగు సహాయంతో గుర్తిం చారు. మళ్లీ కప్పి వేశారు. ఆ మట్టి దిబ్బ మీద గడ్డి ఎంతలో మొలకలెత్తుతుం ది. ఆ శవం కింద, అప్ప టికే పంచ భూతాల్లో, ముఖ్యంగా నీటిలో కుళ్లి పురు గులకు ఆహారం, మృష్టాన్నంగా ఇచ్చిన ఇంకో శవం గురించి పోలీసులకూ తెలి యక, కేసు "క్లోజ్" చేశారు.

భామమతి మొగుడు గూడా కథ వింటు న్నప్పుడు చప్పుడు చేయలేదు. చివరి కన్నాడు.

"పోలీసు ఉద్యోగానికై వెళ్లి, పోలీసుల్ని ఫూల్స్ చేసే కథ ఎవరైనా చెబుతా రటయ్యా."

అల్ప మనుషుల రాగద్వేషాలన్నీ అత నిలో ఉన్నాయనిపించి నేనిక మాట్లాడ లేదు.

ఋనిమిది అక్షౌహిణుల సైన్యాన్నీ ఆ యుగపు భరత ఖండలోని మహావీ రుల్నీ హతమార్చి - ఈ పుణ్య భూమిని నిర్వీర్యం చేసిన కురుక్షేత్రంవేచి వున్న ది. భానుమతి కి బైబై చెప్పాను. పిల్లలకు బిస్కట్ల పొట్లా లిచ్చి, వేరుగా వెళ్లి తంతి కొట్టాను.



వర్నారావుపేట ఇనపవాలు కీర్బిలూ ఇవుడు కొత్తగా బయలు పడ్డ వనుర్బాణా లు - యివి ఆ పురాతన గృహంలో వీటి మధ్యనే తిరిగారా మా పూర్వీకులు ? వీటి ప్రేరణతోనేనా ప్రబంధాల పష్కారం కోసం పండిత చర్చలు? నాన్నగారికి వాస్తు రహస్యాల్ని విశతీకరిస్తు దబ్బుండు శరీర ఛాయతో, వెడద కన్నులతో, పొడుగా వడవలో ఆసీనులైతవ గంభీరముద్రతో మమ్మల్ని చకిత పరచే క్షత్రియ పుంగవుడు క్రిష్ణంరాజుగారు - జావాన్ని పంచి పెట్టే ఈ పురాతవ గృహం వాస్తు కుప్రభావితమైయేనా?

ఈ రహస్యం అమ్మ చెప్పదు. నాన్నగారిముందు నిలబడే ధైర్యం లేదు. మా చిన్నక్క వరి బ్రభాజి మానం. బసవయ్య పెదనాన్నకు ఎప్పుడు పార్టీల గొడవే.

ఈ ఆలోచవల తోనే ద్వాపర యుగం పొలిమేరలు దాటి, మరుసటి వుదయం మా మామూలు అమరకోశం పాఠానికి క్రిష్ణంరాజుగారి గృహాంగణం లో అడుగు పెట్టాం. మామూలు పద్ధతిలో గాదు - ఆ దినం మా అనుమాన పరంపరల అంతు తేల్చుకోవాలనే కృతనిశ్చయంతో.

మా గ్రామంలో వేద సంస్కృత పండితులు వేరేలేకగాదు. క్రిష్ణంరాజు గారంటే నాన్నగారికి గౌరవ ప్రపత్తులేగాదు భక్తి తాత్పర్యాలు ఎన్నో వూహించలేము. ఆయన స్వచ్ఛోచ్చారణ, వ్యాస సంతతి మహపురుషుల్ని జ్ఞప్తికి తెస్తుంది. ఆయన ఒక్క పూట భోజనం చేస్తాడు . అదీ అపక్వాహారం. ఎన్నో కథలు చేబుతారు. రాజయోగ సమాధిలో కూర్చుని గాలిలోకి లేస్తాడని, రెండోసారి ళ్లు వచ్చాయని , వయసు శతమానం దాటిందని! గొప్ప వాస్తు అని మాత్రం మాకు తెలుసు. ఇంటి స్థలం మట్టిని చేతిలో నలిపి, ఆ గృహ వర్ణనను ఆవలీలగా చెప్పటం చూశాం. రామలింగేశ్వర దేవాలయానికి ఆయనా, చెన్నకేశవ దేవాస్థానానికి నాన్నగారూ ధర్మకర్తలు. చర్చల్లో నాన్నగారితో ఏగీభవించని సమయాల్లో హరిహర భేదం అని నవ్వుతూ ముగించేస్తారు.

నడవలో మాటలు వినబడుతున్నై. మేము సింహద్వారం వద్దనే నిలిచి పోయాము. కొద్ది నిముషాల్లో తిరుపతయ్య బయటికి వచ్చి తలవంచుకొని నడిచిపోయయాడు. అన్నయ్య నా ముఖంలోకి పరికించి చూశాడు. ఊరంతా అప్పటికే వదంతులు బయలుదేరినై. తిరుపతయ్య యింటి దక్షిణ భాగంలో గద్ద వాలిందట. నడిబొడ్డులో మొండిచేయ్యి భూమి లోంచి మొలచుకు వచ్చిందట. క్రిష్ణంరాజు గార్ని వాస్తు అడగటానికి వచ్చి వుంటాడు. తిరుపతయ్య పెద్ద మోతుబరి రైతేగాని, కుటుంబానికి మంచి పేరైతే లేదు. కొడుకు తాగుబోతు, తిరుగుబోతు.

నడవలో గూడా ఎక్కువ వెలుతురు లేదు. మా గురువర్యులు మేము రావటాన్ని గమనించి నట్లే లేదు. పై దూలానికేసి నిశితంగా పరికిస్తున్నారు.

"ధర్మ సింధు ప్రకారం గృహాన్ని పాడుబెట్టాలి. ఇష్టంలేదట . అవును, పాపఫలం పండింది . గృహంలో మరణం తప్పదు. దుర్మరణం. ద్వంద అశుభాలు." అన్నయ్యా నేను ఆ మాటలకు వులికి పడ్డాము. అప్పుడు చూశారు మమ్మల్ని - ఆయన.

"ఎంతసేపయింది?" మేము మాట్లాడ లేదు.

మళ్ళీ నిదానంగా చూసి పాఠాన్ని ఆరంభించబోయి ప్రశ్నించారు.

"నిన్న రాత్రి నాటకం చూశారా?"

అప్పటికే మా గ్రామంలో దసరా ఉత్సవాలు ప్రారంభమైనాయి. చింతపూడి మాణిక్యం యానాది భాగవతులు, క్రితం రాత్రే ఉషా పరిణయం నాటకం ప్రదర్శించారు.

మేము అవునని తలపింకించాము.

"ఇంతా ? ఉషాకన్య ఎవరు?"

"బాణాసురుడి పుత్రిక"


"మంచిది. అర్థమయిందన్నమాట. చదవటం మంచిదే. వ్రాయగలగటం అంతకన్న మంచిది. కాని ఆలోచించటం వాటి కన్న మంచిది"

మా నోళ్లు కట్టుబడి పోయినాయ్. మా ఇంట్లో గాండీవం గురించి ప్రశ్న పైకి వెలక మా గుండెల్లోనే దాగిపోయింది.

ఇందాకటి కాస్తంత వెలుతురు మీద గూడా ఏదో నీడపడినట్లు తోచింది. ఏదో రహస్య మర్మగర్భ సంభాషణగా ఆయన మాటలు కర్ణానికి సోకినవి. ఎవరీయన? జనన మరణ చక్రాల పరిభ్రమణము స్తంభించలేని విఫలుడైన ముని పుంగవుడా? భయంతో, ఆందోళనతో మేము లేచి నిలబడ్డాము.

"పోయిరండి. ఇక పాఠం సాగదు. ఇవ్వాళ ఉత్తర గోగ్రహణం భాగవతం కాబోలు"

క్రిష్ణంరాజుగారి లోగిలి నుండి మా ఇంటికి అడ్డదారి పాత ఇంటి మీదుగానే. మధ్యలో మా ఏతాం బావి వున్నది. దానియ్యి పక్కనే మా తోట. ఏమంత పెద్దది కాదుగాని అదొక చిక్కని అరణ్యం లాగా మాకుతోచేది. బావికి అల్లంత దూరంలో మనిషి ఎత్తును మించిన జమిలి పుట్టలు. సర్పాలు యదేచ్ఛగా విహరిస్తుంటాయని మా అమ్మభయం. అందువల్ల అటునుంచి రాగూడదని అనుశాసనం. కాని ఆ రోజున ఆ దారినే నడిచాం. అప్పుడప్పుడు మిట్ట మధ్యాహ్నాల ఏకాంతంలో ఏతాం ఎక్కి, చుట్టూ పొలాల్ని దూరాన పడమటి దిక్కు భూములకి నీరందించే కాలవనీ తిలకించటమంటే మా ఇద్దరికీ చాలా ఇష్టం. నిజానికి అవ



య్య నేనూ కవల పిల్లలం. నా కంటే కొన్ని నిమిషాలు ముందు పుట్టినందుకు జ్యేష్టుడై వాడు.

"ఏతాం ఎక్కుదాం" అన్నాను.

కాని పరశురాముడు ఏతాం ఆడిస్తున్నాడు. చేతిలో గడక్కర్ర కింద ఆదిలక్ష్మి జలంనిండిన బొక్కెనను వంచి ప్రవాహం కట్టిస్తున్నది.

పరశురాముడు సంతోషంతో మమ్మల్ని చూసి చేయిఊపాడు. ఎందుకంటే వాడికి మాటలు రావు. మూగి. ఆదిలక్ష్మికి మేనబావే.

మమ్మల్ని అప్పటిదాకా చూడని ఆది. వాడి మీద బొక్కెట్లో నీళ్లను చిలిపిగా నవ్వుతున్నది. ఎంత అందంగా నవ్వుతుంది? నవ్వులో ఎంత అందం వుందో నడకలోనూ, చూపులోనూ ముఖంమీది బొట్టులోనూ. అంతకు మించిన అందం. ఈ మూగవాడ్ని ఎందుకు చేసుకొన్నది? అనాథ అనా? మేన బావ అనా? వాడి బలిష్ట అవయవ నిర్మాణంలో మెలికలు తిరిగి ఆహ్లాదం కొలిపే వాడి కండరాలను మోహించా? లేక ఆ అమాయిక యువకుడి పూర్వలోకాల చిరునవ్వుకు సమ్మోహితురాలైనదా?

"బాబులూ ... రామలచ్మనులూ" అని మమ్మల్ని కేకేసింది.

వాళ్లిద్దరికీ చేతులూపుతూ ముందుకు సాగిపోయాం. ఆదిలక్ష్మి తండ్రి చాకలి రాఘవులికి మాతోటనానుకొనే గుడి మాన్యం వున్నది. దేవుడి ఉత్సవాలకు దివిటీలు పట్టి, చోపుదారు అన్నయ్య పక్క పక్కనే నడుస్తుండే వాడు. ఇప్పుడా డ్యూటీ పరశురాముడిది.

వాళ్లను దాటిపోయాంగాని ఆ యువ దంపతులు చిరునవ్వులు గాలిలో మిళితమై, మా చెంపల్ని తాకుతున్నట్లుగ తోచింది. అన్నయ్య నింబవృక్షంకింద ఆగి హఠాత్తుగా అన్నాడు.

"మా మాట మనం నాన్నగారికి చెప్పవలసింది" పది పదిహేను రోజులు గడిచాయేమో. సాయంత్రం బడి నుంచి వస్తున్నాం. ఆదిలక్ష్మి మాకో చీటి అందించి చదివిపెట్టమన్నది. చదువుకొని ఆదివంక చూశాం.

"ఏంది బాబూ?"

"...తిరుపతయ్య కొడుకు .. రంగాగావు నిన్న రాత్రికి వాళ్ల పశువుల కొట్టం వద్దకు రమ్మని వ్రాశాడు." "దొంగ సచ్చినోడు .. ఆడి సిరుసు మండిపోను. ఆడి జిమ్మలాగ" .. అని కోపం తో ఆ చీటిని చింపివేసింది.

మే మెవ్వరికీ చెప్పలేదు. కాని అంతకు ముందొక పర్యాయం, మా స్కూలుకు కొత్తగా వచ్చిన ఒక మాష్టారు ఆదిని చూసి అన్నయ్యతో అన్నాడు.

"మత్తగజమయ్యా. ఆ జఘన సుందరిని నాకు పరిచయం చేయి. నా గుడ్డలు ఉతుకుతుందేమో." సాయంత్రమే నాన్నగారు అతన్ని పిలిపించారు. క్రిష్ణంరాజుగారు గూడా ఉన్నారు. ఏం చివాట్లు తిన్నాడో లేక క్రిష్ణంరాజుగారి చేతికర్ర దెబ్బలే రుచి చూశాడో, మళ్లీ మా ముఖంలోకి ఎప్పుడూ చూడలేదు.

అన్నయ్య తాత్విక సందేహాన్ని నేను తోసి పారేశాను. "ఆది చెప్పవలసింది, మనం కాదు."

ఉత్తర గోగ్రహణం భాగవతం చూసిందీ, శమీపూజ ఎందుకు ఆచరిస్తారో అర్థంచేసుకొన్నది. జమ్మి చెట్టునుంచి పంచపాండవులు తమ ఆయుధాల్ని తిరిగి తీసుకొన్న దృశ్యం. అప్పు అర్జునుడు పాడిన పద్యం. చింతపువ్వు మాణిక్యం, ఈ నాటకంలో ఒక బయస్కోపు ఆట ఆడింది. ఉత్తర వేషం వేసింది. బొడ్లో ఒక చిన్న బాటరీ బిగించి సన్నని వైర్లతో కలిపిన ఇంకో సూక్ష్మమైన బల్బుని తనకిరీటంలో అమర్చింది. కదిలినప్పుడల్లా ఆ బల్బు వెలిగేది. గ్రామస్తులు చప్పట్లు కొట్టటం పడమటి కాలవదాకా ప్రతిధ్వనించేది. కాని మా గుండెల్లో ప్రతిధ్వనిస్తున్నది వేరొక కృతనిశ్చయం.

7వా విజయ దశమి నాడు మా ధనస్సును జమ్మిచెట్టుమీద కొన్ని నిమిషాలైనా దాచి, ఊరివాళ్ల పారువేట ఉత్సవం, శమీపూజ పూర్తికాగానే, తిరిగి ఆ గాండీవాన్ని పాత ఇంటి చీకటి గదుల గోడకు తగిలించి గప్‌చిప్‌గా కీచక వధ నాటకానికి జారుకోవాలి.

మరునాడే విజయదశమి. మా పెద్దక్కను పిలిపించేందుకు మేనా వచ్చి కొత్త ఇంటి ఆవరణలోకి స్తుంది. అమ్మా, నాన్నా ఆ హడావుడిలో వుంటారు. మా పెద్దక్క అత్తవారి గ్రామం మాకు క్రోసెడు దూరంలోనే వుంది. ఇటువంటి అదను ఇప్పట్లో లభించదు. మా నరాల్లో రక్తప్రవాహం. ఉష్ణోగ్రతతో వుడుకుతున్నదేమో మేమిద్దరం ఒకరి వీపులు ఒకరు చరుచుకొన్నాం. "భలే శడియారా తమ్ముడూ."

పార్వేట ఉత్సవానికి ఆ ఏడు మేళగాళ్లు దొరకలేదు. ఆ తతంగం పెందరాళే ముగిసింది. మేము వచ్చేసరికి చాకలి రాఘవులూ, పరశురాముడూ మేనాను దించుతున్నారు. అమ్మ అన్నది "క్రిష్ణంరాజు గారికి ఇచ్చొస్తారా?" బుట్ట అందుకొన్నాం.

క్రిష్ణంరాజు గారికి అరిసెలంటే చాలా ఇష్టం. ఆయనకు భార్య గతించటం మేము

